www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 జనవరి 2025

5



కోనసీమ

హక్కులపై మెకానిక్‌లకు అవగాహన


సీనియర్ మెకానిక్‌లకు సన్మానం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మోటార్‌సైకిల్ మెకానిక్‌లు హక్కులపై అవగాహన ఉండాలని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనే జర్ బి.సురేష్ కుమార్ సూచించారు. నగర పంచాయతి పరిధిలో మార్కెట్ యార్డు ఆవరణలో బుధవారం సిద్ధి వినాయక మోటార్ సైకిల్ మెకానిక్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అమలాపురం బ్రాంచ్ మేనేజర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ మెకానిక్‌ల సంక్షేమానికి బ్యాంకుల్లో ఎన్నో స్కీమ్‌లు అమల్లో ఉన్నాయని వీటిని వినియోగించుకుని లబ్ది పొందాలన్నారు. అలాగే మెకానిక్ లు తమ హక్కులను తెలుసు కోవాలన్నారు. అనంతరం సీనియర్ మెకానిక్లను ఘనంగా సన్మానించారు. సమావేశంలో పలువురు మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు.

కోడి పందేలకు సన్నద్ధం

- రూ.కోట్లలో కోళ్ల వ్యాపారం
- పుంజు ధర రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు
- కోనసీమలో లాడ్జీలన్నీ హౌస్ ఫుల్
- రెండు వారాల ముందు నుంచే పండుగ సందడి


తలపడుతున్న పందెం కోళ్లు(ఫైల్)

ప్రజాశక్తి - రాజోలు

సంక్రాంతి అంటే మూడురోజుల పండుగే కావొచ్చు. కానీ ఆ పండక్కి ప్రధాన ఆకర్షణగా నిలిచే పందెం కోళ్లను సిద్ధం చేయాలంటే.. ఏడాదంతా శ్రమించాల్సిందే. పందెం కోళ్లను ప్రత్యేక శ్రద్ధతో సిద్ధం చేసే వాళ్లు కొందరైతే.. మంచి జాతులను ఏరి కోరి కొనుక్కునేవారు మరెందరో!. సంక్రాంతి నెల రోజులే ఉండటంతో పందేల రాయుళ్ల పుంజుల కొనుగోళ్లపై దృష్టిసారించారు. మరోవైపు పండుగకు స్వగ్రామాలకు వచ్చేవారు రైలు, బస్సు టికెట్లను రెండు మూడునెలల ముందే బుక్ చేసుకున్నట్టుగానే.. ఉభయ గోదావరి జిల్లాల్లోని హోటళ్లు, లాడ్జీలను సైతం ముందే రిజర్వు చేసుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా కోడిపందేలను చూసేందుకు ఇక్కడికి వచ్చేవారి సంఖ్యా పెరుగుతూనే ఉంది. కరోనా సంవత్సరం మినహా ఇక్కడ సంబరాలు ఏమాత్రం తగ్గలేదు. ఈసారి కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. పండుగకు ఇంకా 15రోజులు ఉండటంతో కోనసీమ లోని ముఖ్య కేంద్రాల్లో హోటళ్లు, లాడ్జీలన్నీ ఫుల్ అయిపోయాయి. ఒకటీ, రెండు ఖాళీలున్నా.. యజమానులు వాటిని డిమాండ్‌ను బట్టి సిఫారసుల మేరకు కేటాయిస్తుంటారు. హోటళ్లు, లాడ్జిలు ఫుల్‌కావడంతో ప్రయివేటు అతిథి గహాలు, విద్యా సంస్థలకు చెందిన గెస్ట్ హౌస్‌లు, క్లబ్‌లకు చెందిన గదులను సైతం ముందుగానే సిద్ధంచేసుకుం టుంటున్నారు. బంధువులు, స్నేహితులకు ఎలాగూ వారి నివాసాల్లో వసతి లభిస్తుంది. కోనసీమలో చెప్పుకోదగిన హోటళ్లు 20, లాడ్జీలు 50 వరకు ఉన్నాయి. మరోవైపు పండుగ రోజుల్లో గోదావరి జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలన్నీ సందర్శకులతో కిటకిటలాడుతుంటాయి. హోటళ్లలో వ్యాపారం ఎక్కువగానే సాగుతుంది. ప్రత్యేకమైన నాన్‌వెజ్ రుచుల కోసం వచ్చే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. నాన్‌వెజ్ మెనూలో ఆక్వా, సీ ఫుడ్, స్పెషల్ వంటకాలను ప్రత్యేకంగా సిద్ధం చేస్తుంటారు. కొందరు ముందుగానే ఆర్డర్లు ఇస్తుంటారు.

పందేలకు పుంజులు సిద్ధం

సంక్రాంతి నెల పట్టినప్పటి నుంచి కోడి పందేలు ఎప్పుడు జరుగుతాయా అని పలువురు ఎదురుచూస్తుంటారు. సంక్రాంతి పండుగ సంస్కృతిలో కోడి పందేలు భాగమయ్యాయి. పండుగ మూడు రోజులు పందెంరాయుళ్ల హడావుడి అంతాఇంతా కాదు. పండుగ 15 రోజుల్లో రానున్నది. ఈ నేపథ్యంలో తీరప్రాంతంలోని గ్రామాల్లో ఉగ్రరూతలూగుతూ కోడి పందేలకు సన్నద్ధమవుతున్నారు. నిత్యం కోళ్లకు బలమైన ఆహారంతోపాటు వ్యాయామం చేయించి సంక్రాంతి పండుగ ఎప్పుడు వస్తుందా, కోడి పందేలు ఎప్పుడు వేద్దామా అనే రీతిలో పుంజులను తయారు చేస్తారు. కోడి పందేల్లో ప్రావీణ్యం ఉన్న వారు కుక్కుటి శాస్త్రాన్ని అనుసరిస్తారు. పందెం వేసే రోజున నక్షత్రాన్ని బట్టి తారాబలం చూసి కోడి రంగు, జాతిని ఎంపిక చేసి ఆ రోజున ఏ పుంజుతో పందెం వేయాలో ప్రణాళికలు రూపొందించే పనిలో తీర ప్రాంతవాసులు నిమగ్నమయ్యారు. గ్రామాల్లో కుటుంబం, బంధువుల సమక్షంలో కోడి పందాలు వేసుకునేందుకు ఇప్పటి నుంచే పలువురు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తీర ప్రాంతంలోని రాజోలు, పి.గన్నవరం, ముమ్మిడివరం నియోజకవర్గాలలో గత కొన్నేళ్లుగా కోడిపందేలు నిర్వహిస్తున్నారు. ఈ పందేలకు జిల్లావాసులే కాకుండా పశ్చిమ జిల్లావాసులతో పాటు తెలంగాణరాష్ట్రం నుంచి కూడా పెద్దసంఖ్యలో పందెంరాయుళ్లు తరలివస్తుంటారు. ఈ క్రమంలో రానున్న సంక్రాంతికి రాజోలు నియోజకవర్గంలో 216 జాతీయ రహదారి సమీపంలో కోడిపందేలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఐదు నెలల ముందు నుంచే..!

సంక్రాంతి పండుగ జనవరిలో వస్తుంది. అయితే ఆ పండుగకు ఐదు నెలల ముందు నుంచే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు. వివిధ రకాల జాతుల కోడిపుంజులను రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేస్తారు. అదే స్థాయిలో వాటికి బలవర్ధకమైన ఆహారం అందజేస్తారు. డ్రై ఫ్రూట్స్ పెట్టి పెంచుతుంటారు. అంతేగాక వాటికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తుంటారు. పుంజుల సంరక్షణకు ప్రత్యేకంగా ముగ్గురిని ఏర్పాటు చేస్తారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వీరు వాటికి ఆహారం, శిక్షణ, విశ్రాంతి తదితరాలను చూస్తుంటారు. ఉదయాన్నే ఐదు గంటల కల్లా కోడి పుంజులను బయటకు తీసి కాసేపు చల్లటి గాలి శ్వాస తీసుకునేలా చేస్తారు. అనంతరం చుట్టూ వలయంగా ఏర్పాటు చేసి దాంట్లోకి వదిలి పరుగెత్తిస్తారు. బరిలో నిలిచేప్పుడు పుంజులు తొందరగా అలిసిపోకుండా ఎంతసేపైనా ప్రత్యర్థి పుంజును ఢీకొనేలా వాటికి శిక్షణ ఇస్తారు. ఇలాంటి శిక్షణలో భాగంగా పుంజు దేహంలో పేరుకుపోయిన కళ్లెను బయటకు తీస్తారు. స్విమ్మింగ్ చేయిస్తారు. బాదం, పిస్తా పప్పు ఖర్జూర, కిస్‌మిస్‌లను నానబెట్టిన పాలను సిరంజిల ద్వారా వాటికి పట్టిస్తారు. ఒక్కో పుంజుకు రోజుకు వంద నుంచి రూ.700 వరకు ఖర్చు చేస్తారు. పందానికి తయారయ్యే పుంజులకు రూ.50 వేల నుంచి రూ.లక్ష పైనే ఖర్చు చేస్తారు. పందెపు కోళ్లను తయారు చేయటంలో నిర్వాహకులు తీసుకునే జాగ్రత్తలు చూస్తే ఆశ్చర్యం చెందాల్సిందే. ఇలా సిద్ధమైన ఒక్కో పుంజు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. పందాలు వేసే కోడి పుంజుల్లో తెల్ల నెమలి, కోడి నెమలి, గౌడ నెమలి, కాకి డేగ, నెమలి కక్కెర, నల్ల కక్కెర, రసంగి, గాజు కక్కురాయి, అబ్రాస్, ఎర్రడేగ వంటి జాతులు ఉంటాయి.

కనుమరుగవుతోన్న పచ్చదనం

చెట్లకు నిప్పు పర్యావరణానికి ముప్పు


ర్యాలీ వెళ్లే రోడ్లో చెట్లకు పెట్టిన నిప్పు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని పలు రహదారులకు రెండు వైపులా ఉన్న పచ్చనిచెట్లు కనుమరుగవుతున్నాయి. కొందరు ఈ చెట్లకు నరికివేస్తున్నారు. భూతాపాన్ని తగ్గించేందుకు రూ.కోట్లు ఖర్చు చేసి పర్యావరణ పరిరక్షించేందుకు లక్షలాది మొక్కలను నాటుతుంటే కొంతమంది దుండగులు చెట్లకు నిప్పు పెట్టి వాటిని ఇటుక బట్టిలకు అమ్ముకుని రూ.లక్షలతో జేబులు నింపుకుంటున్నారు. దీని నియంత్రించవలసిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో వీరి వ్యాపారం జోరుగా సాగుతుంది. అటవీ శాఖ అధికారులు సామాజిక వన విభాగం పేరుతో ప్రతి సంవత్సరం రూ.లక్షలు రూపాయలను ఖర్చు చేసి మొక్కలను పెంచి రోడ్లు రెండు వైపులా నాటుతున్నారు ఇవి ఏపుగా పెరిగి ఆ మార్గాన వెళ్లే వాహనచోదకులకు నీడనిస్తున్నాయి. అయితే కొంతమంది అధికారులు దుండగులతో చేతులు కలిపి చెట్లను నరికివేసి రూ.లక్షలను పంచుకుంటున్నారు. ఈ చెట్లన్నీ జలవనరుల శాఖ అధికారుల పరిధిలోకే వస్తాయి. వీరి కళ్ళముందే చెట్లను నరికేస్తున్న వారు పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని బొబ్బర్లంక నుండి ఊబలంక వరకు లొల్ల వంతెన నుండి ర్యాలీ వెళ్లే రోడ్లు పచ్చని చెట్లతో ఆహ్లాదకర వాతావరణాన్ని తలపిస్తాయి. రావులపాలెం నుంచి రాజమహేంద్రవరం వెళ్లే వాహన సాధకులు ఈ మార్గం ద్వారానే ప్రయాణిస్తూ చెట్ల కింద సేద తీరుతారు. ఇటీవల కాలంలో కొంతమంది చెట్లపై గొడ్డలివేటు వేయడంతో పచ్చదనం రాను రాను కనుమరుగవుతోంది. దీనిపై మండల అధికారులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులతో ఈ రోడ్లు రద్దీగా ఉంటాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలగజేసుకుని పచ్చని చెట్లపై గొడ్డలివేటు వేయకుండా కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

గోతులతో ప్రమాదకరంగా రహదారి


వెదురుమూడి మలుపు వద్ద ప్రమాదకరంగా గోతులతో ఉన్న రహదారి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల పరిధి వెదురుమూడి నుంచి జొన్నాడ వెళ్లాలంటే ఆర్అండ్‌బి రహదారి గోతులతో ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి పై ప్రయాణాలు చేయాలంటే వాహనదారులు ప్రాణాలు అరచేతితో పెట్టుకోవలసిన పరిస్థితి. ప్రతీ రోజు రద్దీగా ఉండే ఈ రహదారి మీదుగా పాఠశా లకు వెళ్లే వాహనాలు ద్విచక్ర వాహన దారులు వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచు కొస్తుందో అని ప్రయాణికులు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు రహదారి లో మలుపు ఉండడం ఆ మలుపు సమీపంలో పెద్దపెద్ద గోతులు ఏర్పడడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని ప్రజలు స్థానికలు వాపోతున్నారు . ఈ రహదారి మీదుగా విద్యార్థులు సైకిల్ పై పాఠశాలకు వెళ్లాలంటే రహదారిపై ఉన్న గోతుల్లో పడి ప్రమాదం జరుగుతు ందని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. అలాగే వాహనదారులు భయంగా ఉన్న గోతులు రోడ్డు దాటితే చాలు అనే పరిస్థితి నెలకొంది.కొత్తూరు జొన్నాడ రావులపాలెం, మండపేట తదితర గ్రామాలకు వెళ్లాలంటే ప్రతి నిత్యం ఈ రహదారి మీదు గా ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు . ఎంతో రద్దీగా ఉంటున్న రహదారిపై ప్రయా ణాలు సాగిస్తున్న వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలు జరగకము ందే సంబంధిత అధికారులు గుంతలు ఏర్పడిన ప్రదేశాల్లో మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు, వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ప్రజాశక్తి - రాజోలు

స్వచ్ఛంద సంస్థల చేస్తున్న సేవలు అభినందనీయమని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. గత నెల 31 రాజోలు (శివకోటి 18 ఎకరాల) ఎస్‌సి బాలికల గురుకుల పాఠశాల నందు 200 మంది హాస్టల్ విద్యార్థులకు మానవత మూర్తులు గ్రూప్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాటిపాక, ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాజోలు, మరియు సోమిశెట్టి ల్యాండ్ మార్క్ అధినేత సోమిశెట్టి ఆంజనేయులు ఆర్థిక సహకారంతో సమకూర్చిన బెడ్స్, దిండ్లు, దుప్పట్లను ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మానవత మూర్తులు గ్రూప్ సేవలు అభినందనీయమని,పాఠాశాల విద్యార్థులకు బెడ్‌లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఎంఎల్ఎ కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త మానవత మూర్తులు గ్రూప్ ఫౌండర్ బోనం రాజు, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, రాజోలు నీటి సంఘం డిసి ఛైర్మన్ పెనిశెట్టి బుజ్జి, వివేకనందా స్కూల్ అధినేత పివివి.వరప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.


విద్యార్థులకు బెడ్లు ,దిండులు పంపిణీ చేసిన ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ ఆవిష్కరణ


మ్యాగజైన్ ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ అఖిల

పజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ ఆర్‌డిఒ డి.అఖిల బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకను ప్రోత్సాహించేలా మ్యాగజైన్ ని రూపొందించడం మంచి ప్రయత్నం అన్నారు. మోడరన్ కాలేజీ అందజేస్తున్న స్కాలర్ షిప్‌లను, ఉచిత సీట్లపై మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జివి.రావును ఆర్‌డిఒ అభినందించారు. అనంతరం జివి.రావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మ్యాగజైన్ విడుదల చేయడం సంతోష దాయకం అని అన్నారు. అనంతరం కాకినాడ వేగా జ్యువెలర్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.వేంకటేశ్వర్లు, ఇంటర్ కాలేజీ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరితో హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం.చిట్టిబాబు, వైస్ ప్రిన్సిపల్ పి. ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

ప్రజల పక్షాన పని చేసే పత్రిక ప్రజాశక్తి

ప్రజాశక్తి - కొత్తపేట

వారి భావజావాలకు అనుకూలంగా ప్రజల పక్షాన్ని పని చేసే పత్రిక ప్రజాశక్తి అని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం వాడపాలెం ఆయన స్వగృహం నందు ప్రజాశక్తి - 2025 నూతన క్యాలెండర్లను ఆయన అభిమానుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక అనేది ఒక వ్యక్తికో, పార్టీ పక్షాన పని చేయకుండా ప్రజల పక్షాన్ని పనిచేసే పత్రిక ప్రజాశక్తి అని కొని ఆడారు అనంతరం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావుకు, వైసిపి మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావుకు, డిఎస్‌పి గోవిందరావుకు, ఆర్‌డిఒ పి శ్రీకర్ తదితరులకు , అభిమానులకు క్యాలెండర్లను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రిపోర్టర్స్ గనిరాజు ,యేసు ప్రసాద్ వాకాడబాబులు పాల్గొన్నారు.

నీటి సంఘాల కార్యవర్గానికి సన్మానం


నగరంలో న్యూ ఇయర్ వేళ వివిధ పదవులు పొందిన వారికి సన్మానం

ప్రజాశక్తి - మామిడికుదురు

మండల పరిధిలో నీటి సంఘాల కార్యవర్గాన్ని బుధవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షురాలు నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు సర్పంచ్ సోదరుడు జాలెం సుబ్బారావు ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మానేపల్లి నీటి సంఘం అధ్యక్షులు మద్దాల తమ్మయ్య, వైస్ ఛైర్మన్ గిడుగు రారాజు, 10 మంది టిసి సభ్యులను, తాటిపాక ఛానల్ నీటి సంఘం అధ్యక్షులు కడలి కష్ణమోహన్, ఉపాధ్యక్షులు కన్నన్ కుమార్. 10 మంది నీటి సంఘ టిసీలను సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉర్దూ అకాడమీ స్టేట్ బెస్ట్ టీచర్స్ నబియల్ హాసన్, ముజ్ తబ హుస్సేన్, ఖనీజే అష్మ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మెంబర్ హాజీ ముఖరం హుస్సేన్‌లకు ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజా, హై స్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్ జాలెం ఉమాపార్వతి, వానరాశి ప్రసాద, సాధక్ హుస్సేన్, కోళ్ల సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లిలో నూతన సంవత్సరం సందర్భంగా అమలాపురం కి చెందిన నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ గడ్డం మంగా లక్ష్మి చేతుల మీదుగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్ నిర్వహకులు నల్లా పవన్ కుమార్‌ను సన్మాంచారు. కార్యక్రమంలో తులా గోపాలకృష్ణ, గెడ్డం వెంకటేశ్వరరావు, డాక్టర్ కంకిపాటి వెంకటేశ్వరరావు, బొలిశెట్టి శివ, తల చిన్న, కామిశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


నల్లా చార్టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

సచివాలయ భవనం ప్రారంభం


ప్రారంభిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి - ఆత్రేయపురం


అసంపూర్తిగా ఉన్న సచివాలయం నిర్మాణం పూర్తి కావడంతో బుధవారం సచివాలయాన్ని ఎంపిడిఒ ప్రారంభించారు. ఆత్రేయపురం సచివాలయం పనులు పూర్తవకుండానే ఎన్నికలకు ముందు అప్పటి ఎంఎల్ఎ ప్రారంభించారు. దీంతో కొద్దిపాటి పనులు మిగిలి పోవడంతో సచివాలయం నిరుప యోగంగా ఉండడంతో ఈ విషయాన్ని స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యా నందరావు దృష్టికి తీస ుకెళ్లగా ఆయన చొరవతో సచివాలయాన్ని పూర్తి చేయించారు. బుధవారం నూతన సంవత్సరము సందర్భంగా శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనంలో ఉంటున్న సచివాలయాన్ని గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ, ఎంపిడిఒ బికె ఎస్ఎస్.వెంకటరామన్ సచివాలయాన్ని ప్రారంభించడంతో సచివాలచ సిబ్బంది విధులు నూతనంగా నిర్మించిన సచివాలయంలో నిర్వహించారు

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా భాస్కర శాస్త్రి

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలో భూపయ్య అగ్రహారానికి చెందిన న్యాయవాది వెంపరాల భాస్కర శాస్త్రి అమలాపురం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమితులయ్యారు. భాస్కర శాస్త్రిని నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు బుధవారం అమలాపురం కమిషనర్ కె.రాజు తెలిపారు. భాస్కర్ శాస్త్రి నియమకంపై పట్టణానికి చెందిన న్యాయవాదులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'



శిథిలావస్థకు పామర్రు ఆరోగ్య కేంద్రం

- పాత భవనంలోనే ప్రస్తుత వైద్యసేవలు
- నిరుపయోగంగా కొత్త భవనం
- రూ. 1 కోటి 50 లక్షలతో కొత్త భవన నిర్మాణం
- మరో రూ.50 లక్షలతో సెంట్రల్ ల్యాబ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని పామర్రు ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. సుమారు 40 ఏళ్లగా సేవలందించిన పాత భవనం పూర్తిగా పాడై కూలడానికి సిద్ధంగా ఉంది. దీనికి ఆరోగ్య శాఖ నుంచి రూ. ఒక కోటి 50 లక్షల నిధులు మంజూరయ్యాయి దీంతో ఆధునిక భవనం నిర్మించారు. భవన నిర్మాణం పూర్తి అయ్యి గత ఏడాది జనవరిలో దీనిని ప్రారంభించారు. అప్పటి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ దీన్ని ప్రారంభించినా ఇది నేటికీ ఉపయోగ పడకపోవడం విశేషం. రూ.ఒక కోటి యాభై లక్షల ఈ భవనాన్ని అప్పటి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో బినామీ కాంట్రాక్టర్ ముచ్చిమిల్లి శ్రీను దీని నిర్మించారు. నిర్మాణంలో భాగంగా సుమారు రూ.5 లక్షలతో భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. అయితే కాంట్రాక్టర్ ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో ఈ భవనం నిరుపయోగంగా ఉంది. పాత భవనం శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ కొత్త భవనం ఉపయోగంలోకి రాకపోవడంతో వైద్యులు సిబ్బంది పాత భవనంలోనే కాలం వెళ్ల బుచ్చుతున్నారు. మరోవైపు లీక్ అయిపోతున్న పాతభవనం, పాడైన ఫ్యాన్లు, పాత ఫర్నీచర్, పాడైపోయిన మంచాలు, కుర్చీలతో, రోగులు, వైద్యులు ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ భవనం చెంతనే సెంట్రల్ ఏర్పాటుకు మరో భవనాన్ని రూ.50 లక్షలతో నిర్మించారు. దీని నిర్మాణం పూర్తయినప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో ఇక్కడ నిర్వహించే సెంట్రల్ ల్యాబ్ పరికరాలన్నీ కాకినాడలో ఆగిపోయినట్లు సమాచారం. ఇక్కడ సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటు వల్ల మొత్తం మండలంలోని అన్ని ఆరోగ్య కేంద్రాలకు రక్త పరీక్షలకు నమూనాల సేకరణకుఉపయోగపడుతుంది. పామర్రు ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన ఈ రూ.2 కోట్ల విలువైన ఈ రెండు భవనాలు వినియోగంలోకి రాకపోవడంతో వీటిని వ్యయ ప్రయాసలకు ఓర్చి నిర్మించిన ఫలితం దక్కలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ప్రజాప్రతినిధి దీనికి అవసరమైన విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ అది నేటికీ అమలు కాలేదు. పాత కాంట్రాక్టర్ దీని ఊసు ఎత్తకపోవడంతో ఏడాది గడిచిన సమస్య పరిష్కారం కాలేదు. ఇక్కడ నిర్మించిన రూ. రెండు కోట్ల భవనాలకు వెంటనే విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి పరిచేందుకు ఉపయోగం లోకి తీసుకురావాలని పరిసర ప్రాంతాల ప్రజలు, రోగులు, గర్భిణులు విజ్ఞప్తి చేస్తున్నారు.




సెంట్రల్ ల్యాబ్



శిథిలావస్థలో ఉన్న పామర్రు ఆరోగ్య కేంద్రం, (ఇన్‌సెట్)లో లీక్ అవుతున్న శ్లాబ్ పాడైన ఫ్యాన్


నిర్మించిన కొత్త భవనం, (ఇన్‌సెట్)లో పారంభోత్సవ నాటి శిలాఫలకం

విద్యుత్ సౌకర్యం లేక ఇక్కట్లు



పామర్రు ఆరోగ్య కేంద్రం గత ఏడాది ప్రారంభించినప్పటికీ విద్యుత్ సౌకర్యం లేక నేటికీ ఉపయోగంలోకి రాలేదు. ఇక్కడ విద్యుత్ సౌకర్యానికి రూ.5 లక్షలు ఖర్చు అవుతాయని, అయితే పాత కాంట్రాక్టర్ విద్యుత్ సౌకర్యం కల్పించుకుండా వదిలేశారు. ఈవిషయాన్ని విద్యుత్ శాఖకు, జిల్లా వైద్యశాఖాధికారికి, రాష్ట్ర మంత్రికి వివరించాం. అయితే సమస్య పరిష్కారం కాలేదు. విద్యుత్ సౌకర్యం సమర్థవంతంగా లేకపోతే పలు పరికరాలు పాడువుతాయి. విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయి. -డాక్టర్ హర్షిత, పామర్రు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. ట్రాక్టర్ బైకుపై వెళ్తున్న వారిని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. రాజమహేంద్రవరం నుంచి అనంతపల్లికి చిన్నారితో కలిసి ముగ్గురు బైకుపై వెళ్తున్న వ్యక్తిని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో మోటార్ సైకిల్పై ఉన్న వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకొన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 లో గోపాలపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట శివారు ప్రత్తిపాడు వెళ్లే సిబిఎం జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదంలో బుధవారం మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. బైక్ను లారీ ఢీకొట్టిన ఈ సంఘటనలో పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన కంచు వరాలమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. లారీ బైక్ను వెనుక నుంచి ఢీకొట్టి, మహిళా కాళ్ల పైనుంచి ఎక్కడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. గాయపడిన వరాలమ్మను చికిత్స నిమిత్తం సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎపిఎన్జిఒ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు ఈ నూతన సంవత్సరంలో నెరవేరాలని ఎపిఎన్జిఒ జిల్లా శాఖ జాయింట్ డైరెక్టర్ అప్పలకొండ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. యూనియన్ ముద్రించిన గోపాలపురం తాలూకా క్యాలెండర్ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. జెఎసి చైర్మన్ జోడాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జోడాల మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పట్ల ఎపి ఎన్జిఒ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప గణాంక అధికారులు సోమరాజు, సూర్యనారాయణ, శ్యాం ప్రసాద్, జయ భారతి, సహాయ గణాంక అధికారులు శ్రీలక్ష్మి, నీలిమ, నాయుడు, రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


దుస్తులు అందజేస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

40 మందికి దుస్తుల అందజేత

ప్రజాశక్తి - నల్లజర్ల

నల్లజెర్ల మండలం ఆవపాడు గ్రామ పంచాయతీలో నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయం, పంచాయతీ, సిబ్బంది వార్డు సభ్యులు మొత్తంగా 40 మందికి దుస్తులను జనసేన జిల్లా కార్యదర్శి, సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ బుధవారం ఆయన ఇంటివద్ద అందజేశారు. ఈ కార్యాక్రమంలో సిబ్బంది, సర్పంచ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


సభ్యత్వం తీసుకున్న ప్రసాద్తో టిడిపి నాయకులు

టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న పారిశ్రామికవేత్త ప్రసాద్

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త జివి.ప్రసాద్ రూ.లక్ష కట్టి టిడిపిలో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. నియోకవర్గంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న మొదటి వ్యక్తిగా ఆయన నిలిచారని యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య తెలిపారు. ఈ సందర్భంగా జివిపికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ గళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి తదితరులు ఉన్నారు.


డైరెక్టర్ జాన్పీటర్ను సత్కరిస్తున్న సిబ్బంది

వృద్ధులకు పండ్లు, దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

నూతన సంవత్సరం సందర్భంగా గౌరీపట్నం నిర్మలగిరి పుణ్యక్షేత్రంలో డైరెక్టర్ జాన్ పీటర్, అన్నదానం ట్రస్ట్ మేనేజర్ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్మల హృదయ స్కూలు, కళాశాల సిస్టర్స్ సన్మానించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు, పేదలు 200 మందికి స్వీట్లు, పండ్లు, దుప్పట్లు, దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ గిరీష్, ఫాదర్ ఏసు బాబు, బట్టు శివ, శ్యాం సుందర్, కొమ్మర అనిల్ పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని అచన్నపాలెం గ్రామంలో బుధవారం రాత్రి స్థానిక బేతేలు ప్రార్ధనా మందిరం, ఎలోహిం, కవనెంట్ ఫెలోషిప్, మినిస్ట్రీస్, షాలెం ఫైర్ హౌస్ మినిస్ట్రీస్ తదితర చర్చిల్లో సుమారు 500 మందికి టిడిపి నాయకుడు పాతూరి రమేష్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతూరి ఆదినారాయణ, కె.సత్యనారాయణ, పి.మోహన్, కె.రాంబాబ, యు.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


రామచంద్రపురంలో రాష్ట్ర మంత్రి సుభాష్ ఏర్పాటుచేసిన న్యూ ఇయర్ వేడుకల్లో అభిమానులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఇళ్ల వద్ద వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు సందడి చేశారు. న్యూ ఇయర్ కావడంతో జిల్లాలో ఆలయాలు కిటకిటలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా పూలు, పళ్ల దుకాణాలు, స్వీట్ షాపులు రద్దీగా మారాయి.

రామచంద్రపురం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం నాయకుల ఇళ్లు సందడిగా మారాయి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు, అధికారులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 లో అందరికి ఆరోగ్యమైన జీవితం, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. 2024 లో సంవత్సరంలో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది అన్నారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను అమిష్కరించి చేసిందన్నారు. ప్రతీ ఇంటా కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్న కు చేదోడుగా నిలిచామన్నారు. రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం అన్నారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి కృషి చేస్తున్నామని వివరించారు 'స్వర్ణాంధ్ర-2047' విజన్ లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.


కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న వాడపల్లి కార్యనిర్వహణాధికారి

వైసిపి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ ఇంటికి అభిమానులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పోటెత్తారు. పుష్పగుచ్చాలు బోకేలతో, శాలువాతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ ప్రజలంతా కొత్త సంవత్సరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం సామాన్యులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సూపర్ సిక్స్ ఆచరణలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, ఆ పార్టీ నాయకులు ఎల్లమిల్లి సతీష్ కుమార్, రవికుమార్, వాసంశెట్టి శ్యామ్, పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు అభిమానులు వైయస్సార్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **కొత్తపేట:** మండలంలో వాడపాలెం గ్రామంలో స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిఆలయ అధికారుల ఆధ్వర్యంలో వేద పండితులు ఎంఎల్ఎ స్వగృహం వద్ద సత్యానందరావు కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందజేశారు. కొత్తపేట నియోజకవర్గం ప్రజలు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, అధికారులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో ఎంఎల్ఎ సత్యానందరావు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చి ఎంఎల్ఎకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ తనకు మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ నూతన సంవత్సరం అందరికీ విజయాలను చేకూరాలని సత్యానందరావు ఆకాంక్షించారు. **మండపేట:** రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఇంట న్యూ ఇయర్ సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో కెపి రోడ్డులోని ఆయన నివాసం వద్ద జనం పోటెత్తారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఇక అధికారులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయం, మున్సిపాలిటీ ఇలా అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు ఎంఎల్ఎకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఎమ్మెల్యే ను సత్కరించారు. కొందరు కేకులు కట్ చేయించారు. వచ్చిన వారందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. రూరల్ సిఐ పీతల దొరరాజు నేతృత్వం లో అంగరా, రాయవరం, మండపేట టౌన్, రూరల్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఎంఎల్ఎను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండపేట మండల ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, డ్వాక్రా మహిళలు, వార్డు కౌన్సిలర్ లు వివిధ కుల సంఘాల నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండల గ్రామాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణకు , ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావుకు పలు పార్టీ లకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రముఖ నాయకులకు, ఆయా పార్టీల శ్రేణులు, అభిమానులు పలువురు హాజరై స్వీట్లు, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. వారి నివాసాల వద్ద, పార్టీ కార్యాలయాల వద్ద న్యూ ఇయర్ కేకును కట్ చేసి కేకులు, స్వీటంలను అందజేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. **ఉప్పలగుప్తం:** మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి రాంబాబు, జడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు లతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్ లకు, ఎంపిటిసి సభ్యులకు ఉద్యోగులు, ప్రజలు, ఆ యా రాజకీయ పార్టీల నాయకులను, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..


రామచంద్రపురంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, సూర్య ప్రకాష్ ఇంటి వద్ద అభిమానుల సందడి


మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావుకు అభినందనలు తెలుపుతున్న మహిళలు


విలసవిల్లి సర్పంచ్ సలాది ఊర్మిళదేవికి శుభాకాంక్షలు తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులు


కపిలేశ్వరపురంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణికి బొకేతో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



పుష్పాలతో అలంకరించిన వెంకన్న ఆలయం

'వాడపల్లి'కి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం బుధవారం 2025 నూతన సంవత్సరం కావడంతో ఆలయానికి యాత్రికులు పోటెత్తారు. ఉదయం వేకువజాము నుంచి వేల సంఖ్యలో యాత్రికులు రావడంతో ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసింది. ఆలయాన్ని వివిధ రాష్ట్రాల నుంచి తెచ్చిన పుష్పాలు పండ్లతో అలంకరించారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి నల్లం చక్రధరరావు ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు. ఆలయానికి వచ్చిన యాత్రికులకు ప్రసాద వితరణ అన్నదాన భవనంలో భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు.
రాత్రి 9 గంటల వరకు రాత్రిపూట రద్దీ కొనసాగింది..


సివిల్ జడ్జి కి వేద ఆశీర్వాదం అందిస్తున్న ఆలయ అర్చకులు

బాలబాలాజీ స్వామి సన్నిధిలో న్యాయమూర్తులు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి ఆలయాన్ని నరసాపురం సివిల్ జడ్జి జి.గంగరాజు, రామ చంద్రపురం సివిల్ జడ్జి వెంకటేశ్వరరావులు కుటుంబ సమేతంగా బుధవారం సందర్శించారు. వారికి ఆలయ అర్చక స్వాములు వేద ఆశీర్వాదంతో స్వామి వారి ప్రత్యేక దర్శనం కోసం ఏర్పాట్లు చేశారు దర్శనానంతరం స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదములు అందజేసి శేషవస్త్రంతో సత్కరించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు


ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు తదితరులు

టిఫిన్ సెంటర్ను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలోని ముమ్మిడివరం గేటు సమీపంలో నూతనం గా ప్రారంభించిన ములగాలు టిఫిన్స్ సెంటర్ ను అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ ఆనందరావుతో పాటు రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడ ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు (సోంబాబు), అమలాపురం నియోజకవర్గ సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షులు పెద్దిరెడ్డి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. టిఫిన్ సెంటర్ యజమాని, సిబ్బంది వీరికి కృతజ్ఞతలు తెలిపారు.

దళితుల అభ్యున్నతికి చడ్డీలాల్ కృషి

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ దళితుల అభ్యున్నతికి దివంగత లెఫ్టినెంట్ గవర్నర్ చడ్డీలాల్ విశేష కృషి చేశారని రిటైర్డ్ ఆర్ఎఒ గిడ్డి బలరామ్ అన్నారు. బుధవారం చడ్డీలాల్ జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ నగర్లో దీనపోషక సమాజంలో చడ్డీలాల్ విగ్రహానికి పలువురు దళితనేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ చడ్డీలాల్ హయాంలో యానాంలో చదువుకున్న నిరుపేదలైన ఎస్సి యువతకు రిజర్వేషన్ పాలసీని పూర్తిస్థాయిలో అమలు చేశారన్నారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేశారన్నారు. గృహనిర్మాణం, భూమిలేని నిరుపేదలకు బంజరు భూములకు పట్టాల పంపిణీ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పండు సిద్ధార్థకుమార్, నక్కా వాసుదేవరావు, బోడపాటి సురేష్, పువ్వల రాజారామ్మోహన్ రావు,సబ్బతి శ్రీనివాస్, మెల్లం చిన్న, వివిధ గ్రామాల దళితపెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


చడ్డీలాల్కు నివాళులర్పిస్తున్న బలరామ్ తదితరులు

సృజనాత్మకతను వెలికితీసేందుకే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - అమలాపురం

మానవ మనుగడకు విజ్ఞాన శాస్త్రమే మూలమని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, పరిశోధనా శక్తిని వెలికి తీసేందుకు ఈనెల 4న పి.గన్నవరం మండలం పి గన్నవరం నందు జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఈ మేరకు స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోస్టర్ను ఆవిష్కరించారు. విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా ఆలోచనలకు పదును పెడితే వినూత్నమైన ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే అవకాశం వస్తుందన్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికత, స్వయం ఉపాధి, శాస్త్ర ప్రయోగాల ఉపయోగాలు వంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకశక్తిని ప్రతిబింబించేలా నిర్వహించాలన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణం గా విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదు వుతున్న విద్యార్థులందరూ ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు. భౌతిక, రసాయన, గణిత, ఖగోళ, పర్యావరణ, జీవశాస్త్రం, ఇంజినీరింగ్, కంప్యూటర్ విద్య నిర్వహణ వంటి వాటిపై ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. వివిధ విభాగాలైన టీచర్ ఎగ్జిబిట్స్, విద్యార్థుల వ్యక్తిగత ఎగ్జిబిట్స్, విద్యా ర్థుల గ్రూప్ ఎగ్జిబిట్స్ వంటి అంశాలను ఎంపిక చేసుకోవాలన్నారు విద్యార్థిని, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం బాషా, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం ఉపవిద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

మత విద్వేషాలు రగిలించొద్దు : సిపిఎం

ప్రజాశక్తి - నిడదవోలు

ప్రజల మధ్య మత విద్వేషాలు రగిలించొద్దని, నూతన సంవత్సరంలో ప్రభుత్వం నూతన బారాలను మోపద్దు అంటూ సిపిఎం నాయకులు ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కరపత్ర ప్రచారం చేశారు. నిడదవోలు పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నిడదవోలు పట్టణ కార్యదర్శి జె.రాంబాబు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులను సాకులుగా చూపి టోల్ ట్యాక్స్, సర్ ఛార్జీలు, పన్నులు పెంపు తదితర రూపాల్లో భారాలు మోపెందుకు సిద్ధం అవుతుందన్నారు.. వీటిపై ప్రజలు ఐక్యమై ప్రతిఘటన, ఉద్యమాలు చేయకుండా మతాన్ని ఆయుధంగా వాడుకుంటున్నారన్నారు. లౌకిక విధానం అమలు చేయాల్సిన పాలకులు ప్రజలు మధ్య విద్వేషాలు సృష్టిస్తూ రెచ్చగొట్టే ఉపన్యాసాలు, వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నాగరిక సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే రాజ్యాంగాన్ని పక్కనబెట్టి మెజారిటీ ప్రజలకు, మొత్తం స్త్రీ జాతిని బానిసలుగా చేసే మనుధర్మాన్ని తీసుకుని రావాలని చూడటం ప్రమాదకరమన్నారు. ఉప ముఖ్య మంత్రి హోదా లో ఉండి పవన్ కళ్యాణ్ ఈ మేరకు ప్రకటనలు చేయడం అత్యంత ప్రమాదమన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్యానికి భిన్నమైనది అని తెపారు. నూతన సంవత్సరంలో ప్రజల సంపదను అంబానీ, అదానీలకు కట్టబెట్టే విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం జరిపే పోరాటాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ ృ వర్గ సభ్యులు బి.పవన్, నిడదవోలు మండల కమిటీ సభ్యులు గంటి కృష్ణ, డానియేలు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు

మల్లాడి ఇంటి వద్ద న్యూ ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు స్వగృహం వద్ద అభిమానులు నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి మల్లాడి కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వ్యాపారస్తులు మల్లాడి కష్ణారావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకులను మల్లాడి కష్ణారావు కట్ చేసి ప్రతి ఒక్కరికీ పంచారు. అనంతరం అభిమానులు భారీ గజమాలతో మల్లాడిని సత్కరించారు. ఈ సందర్భంగా మల్లాడి స్వగృహం పూర్తిగా జనసంద్రంగా మారింది.


మల్లాడికి గజమాలతో శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

ఎంఎల్ఎ గొల్లపల్లికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యానాం

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్కు అధికారులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. యానాంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు బెజవాడ గార్డెన్స్లోని ఎంఎల్ఎ గొల్లపల్లి కార్యాలయానికి తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎను శాలువాలతో ఘనంగా సత్కరించారు. పోలీసు సిబ్బంది, యానాంలోని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు ఎంఎల్ఎ గొల్లపల్లిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.


న్యూఇయర్ కేకును కట్ చేస్తున్న ఎంఎల్ఎ గొల్లపల్లి

అంగరలో శాంతి యాత్ర

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర రేమా పెంతుకోస్తు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రజల శ్రేయస్సు కోరుతూ బుధవారం అంగర గ్రామంలో శాంతి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రేమా . పెంతెకోస్తు సంఘం నిర్వాహకులు. ఖండవల్లి జ్యోత్స్న రాణి, కె.సుందర్ జేషన్, కె.జాకట్ జాయ్ లు మాట్లాడుతూ క్రీస్తు సందేశం మానవాళికి మార్గదర్శకమని అన్నారు. సమాజములో ప్రతీ ఒక్కరూ ఇతరులపై ప్రేమ, దయ వుండాలన్నారు కార్యక్రమంలో అంగర, పడమర కండ్రిక, వెదురుమూడి, నల్లూరు తదితర గ్రామాలకుచెందిన వారు పాల్గొన్నారు.